# అహల్య



వేటూరి ఉషశ్రీ

“బ్యూటీ ఈజ్ డివైన్'... అంటూ దివ్యత్వంలో అందానికి అంచులు ఊహించుకోవడానికి ప్రయత్నించాడు హోమర్ . . .

హోమర్‌ను చదివిన తరువాత . . .నాకు అహల్యను చూపినప్పుడు అహల్య అందంగా ఉంటుందన్పించింది!

అందానికి చంచలత్వం లనాదిగా వస్తున్న అవలక్షణం ఈ మాటలు నేను ఒప్పుకోని జాబితాలోనివి. కాదని వాదించిన సందర్భాలున్నాయి. “కానీ అవి అన్నీ అహల్యతో పరిచయమేర్పడిన తరువాతనేనని 'అంతరాత్మ' లాంటిది అంటే, కాదన్నేను. ఇది మాత్రం నిజం! . . .

'స్త్రీ సౌందర్యం స్త్రీకి తెలియదు. ఆమె సౌందర్యానికి పురుషుడు చెప్పే భాష్యం వేరు. నిజానికి స్త్రీ సౌందర్యం తెలుసుకోవాలంటే పురుషుడి కళ్ళల్లోనుంచి చూడాలి” అనే వారు తెలుగు మాస్టారు . . .

—అప్పట్నుంచి కన్పించిన ప్రతి స్త్రీలోనూ ఆ అందాల కోసం వెతికానన్నది వాస్తవం!

నా చూపుని పెడర్థం చేసుకుని అల్లరి చేసిన అమ్మాయిలు నాకు తెలుసు! ఊహల రెక్కలు విప్పుకునే వయసు ప్రభావమని అర్థం చెప్పిన

# హెల్త్ క్విజ్

NO.71.

గ్లూకోవిటా గ్లూకోజ్-D పౌడర్

## వేలు చప్పరించడం

బిడ్డ బొటన వేలు గాని, లేదా బిడ్డను సెమ్మది పర్చుటకు వాడు మరేయితర వస్తువుకాని శుభ్రముగా వున్నయెడల, బిడ్డ తన వేలిని లేదా ఆ వస్తువును చప్పరించడము ఏమాత్రం హాని-కరము కాదు.

వేలు చప్పరించే అలవాటును మాన్పుటకు మందలించుట వలన బిడ్డకు మరింత హాని జరుగును.

© RANG REKHA FEATURES PVT. LTD., 1977



A



B



C

మాకు చేరిన మొదటి సరియైన జవాబులు గల 10 ఎంట్రీలకు 100 గ్రాముల 'గ్లూకోవిటా గ్లూకోస్' ప్యాకెట్లు పారితోషకముగా పంపబడును.

హెల్త్ క్విజ్ నం. 69 లో, (బి) తప్పు. బిడ్డ ఒక పూర్తి అరటి పండును తింటే, దాని వలన బిడ్డకు జబ్బు చేయవచ్చును.

ఐదు లేక అంతకు పైబడిన వయస్సు గల బిడ్డ వేలు చప్పరియుట మానకపోవడము ఆ బిడ్డలో సురక్షితా భావం లేదనీ, దానికి మరింత ఎక్కువ ప్రేమ-వాత్సల్యం అవసరమనీ సూచిస్తుంది.

ఇందులో పేర్కొనబడిన మూడు విషయాలలో ఒకటి తప్పు కావచ్చు. తప్పయినచో సరియైన జవాబు వ్రాసి ఈ కూపన్‌ని పూర్తి చేసి, ఈరోజే క్రింది అడ్రసుకు పంపండి.

అన్ని కరెక్ట్/స్టేట్‌మెంట్ A / B / C * తప్పు.

సరియైన జవాబు జతపరచబడినది.

* తప్పయినది కొట్టివేయండి.

Health Quiz/ హెల్త్ క్విజ్ No.71 AP.
Post Box No. 7004
Bombay-400 028.

పూర్తి పేరు ..............................

చిరునామా ..............................

..............................

డా: నిర్మలప్రభు

హెల్త్ క్విజ్ నంబరు 71 ప్రశ్నలకు జవాబులు హెల్త్ క్విజ్ నంబరు 73 తోబాటు ప్రచురించగలము


పెద్దలనగా తెలుసుకున్నాను. అయినా నా అన్వేషణ సాగిస్తూనే వచ్చాను!

నేను వెతికే అందాలు కన్పించక, ఏ స్త్రీలోనూ నాకు అందం తోచ లేదు. . . .

—అమ్మ కోప్పడింది . . . నాన్న కేకలేశారు . . .

—సంబంధాలన్నీ తిరిగి పోతున్నాయన్నారు . . .

చెల్లెలు—వదిన ఎలా ఉండాలో చెప్పమంది. తానూ ప్రయత్నిస్తానన్నది.

మూడు పదుల జీవితంలో పది సంవత్సరాల నుంచీ, . . .'నానా సూన వితాన వాసనలు . . .'' మదిలో మెదులుతూంటే, కళ్ళు అన్వేషిస్తున్నాయి నాకే కన్పించలేదు' . . . అంతా విప్పి చెప్పాలన్పించ లేదు. మనిషిని మరో మనిషి అర్థం చేసుకోవడం అరుదు . . .

మనసుకు మరో మనసు ఎంతగా తరచితేనోగానీ అదగతం కాదు' . . .

పెళ్ళికీ, నేను కోరుకునే అమ్మాయికీ ముడిపడి పోయింది మనసులో! ఆ వ్యక్తి నాకు కన్పించలేదు!

కోడల్ని ఇంటికి తీసుకుని వచ్చి ముచ్చటలు తీర్చుకోవాలనుకున్న అమ్మకి నా ప్రవర్తన నచ్చలేదు. మూర్ఖత్వం అని విసుక్కుంది.

నా పెళ్ళికి, కట్నం డబ్బుకీ లంగరు వేయాలన్నది నాన్న ప్రయత్నం. తానుగా చెల్లెలికి తగిన వాణ్ణి కొనుక్కురాలేక తన అక్కస్సు తీర్చుకోవడం కోసం — చెల్లెలి పెళ్ళి సమస్యను నేన్న పరిష్కరించమన్నారు నాన్న! . . .

నిజానికి—అది నాన్న నన్ను అడగవలసిన ప్రశ్నకాదు. ఆ సమస్యకు పరిష్కారం చూడవలసినదీ . . . నేను కాదు! కానీ . . .ఆయన పరిస్థితి దీనస్థితిలో నిలబెట్టి, అడిగించింది. అర్థించేలా చేసింది ఆవేదనకు గురి చేసింది.

అర్థం చేసుకోగలను!—

'కవిత . . . వనితా . . .'' విత్తం లేనిదే శోభించవు. ప్రాపు, ప్రోపు రెండింటికీ కావాలి. 'కవిత' రాణించకపోతే కవి హృదయం మాత్రమే కలుక్కుమంటుంది. కానీ వనిత విషయంలో—కన్న వారికి కడుపు తరుక్కుపోతుంది. నిండు జీవిత మొకటి శూన్యమవుతుంది!

విత్తం చేతిలో ఉంచి వనిత నివ్వాలే కానీ . . మొదటిది అక్కర్లేదని రెండవదానిని స్వీకరించే మగవాడు—మూడు పదుల నా జీవితంలో, షష్ఠి పూర్తి చేసుకున్న నాన్న జీవితంలో . . తారసిల్ల లేదు.

నిజమే. ఆడపిల్ల జీవితంలో . . . వివాహం సమస్యే!

నా పెళ్ళి అయితేనే కానీ చెల్లెలికి కావాలన్నది నియమం కాదు! . . .

అందుకే, . . . నాన్న రక్తంతో తడిసిన మెతుకులు తిని, కళ్ళల్లో వత్తులు వెలిగించుకుని . . . చదివి సంపాదించిన ఎమ్మెస్సీ సర్టిఫికెట్ . . .మందుల కంపెనీలో కెమిస్టు ఉద్యోగం, . . . ఆ ఉద్యోగం ఆధారంగా పెరుగుతున్న జీవిత భీమా పాలసీ . . . అన్నీ ఇరవై వేలకు తాకట్టు పెట్టాను...

అర్థం కాక తర్జన భర్జనలు పెడుతున్న ఆల్జీబ్రిక్ ఈక్వేషన్ తేలికగా సాల్వ్ అయిపోయింది.

అమ్మ కోరిక మేరకు ఆఫీసరు హోదాలో ఉన్న యువకుడితో చెల్లెలి పెళ్ళి జరిగింది.

సమస్య విడిపోయింది. అమ్మా నాన్నలకు కావలసిన పరిష్కారం దొరికింది! . . .

కన్యాదాన ఫలాన్ని పసుపు కుంకుమలతో పాటు తీసుకుని అమ్మా వెళ్ళిపోయింది. శాశ్వతంగా . . . పైనున్నాయనుకున్న లోకాలకి!

నాలుగు పదుల పర్యంతం అనుసరించిన అమ్మ సాహచర్యం కోల్పోయిన అనంతరం . . . ఒంటరితనం నాన్న నావరించింది. ఆ వయసులో అప్యాయత, అనురాగం, ఆదరించే చల్లని మనసూ . . .అన్నీ కావాలి ఆయనకి! . . .

అవి నాదగ్గర లేవు . . . నాకూ లేవు! . . .

'ఏజెడ్ హోమ్'లో చేర్పించాను. భగవద్గీతా పారాయణం సమ వయస్కులతో సంభాషణం—పీటిలో తృప్తి వెతుకుతున్నా ననేవారు నాన్న! . . .

ఒంటరిగా మిగిలిపోయాన్నేను!

ఇక—ఏకాంతం నాది!

"కాంతతో పరిచయం అవసరం" అన్నాడు రెడ్డి.

'అనవసరం' . . .అని చెప్పగల స్థిర చిత్తత అలవడ లేదు. అక్కర్లేదు అనే ఆత్మ సంయమనం—లేదేమోనను కున్నాను, రెడ్డితో వెళ్ళుతున్నప్పుడు . .

* * *

. . .మల్లెలు, విరజాజులు, సన్న జాజులు . . .'నానా సూనవితాన వాసనలు' . . .వేరువగా వచ్చి, కవాటాలు తెరచుకుంటూ హృదయాన్ని తాకుతున్నప్పుడు . . . 'డామేజింగ్ బ్యూటీ' అన్నది రెడ్డి చేసిన పరిచయం!

మధుకరీ పుంజములు సంపెంగ మొగ్గ సౌకుమార్యాన్ని తాకి చూస్తున్నాయి! . . . సప్తవర్ణిమలను కూర్చుకున్న హరి విల్లులో . . .అన్నీ ఒకటిగా కలిపి, చిత్రికతో నేర్పుగా దిద్దిన వంపులో మధురిమలు . . .అనితేకాని తెలియనివి కావు! ఆ వ్యక్త మధురిమ అందులో ఉంది! . . .

". . .పరిచయానికి ముఖ్యం పేరు అయితే, . . .నన్ను అహల్య అని పిలవండి . . ."అనాగరికతకు దూరంగా, నాగరికతతో పెరిగినట్లు కన్పించింది . . .

"మొదటి అనుభవం అనుకుంటాను . . .కదూ! . . ." చిరుదరహాసం చిలికింది.

చిన్నగా నవ్వాను— సమాధానంగా.

"మరీ అంత పరిశీలనగా ముఖాన్ని మాత్రమే చూడరు— లేక . . . మీరు రచయితా? . . .? . . ." తమాషాగా నవ్వింది.

. . .అందు బాటులోకి వచ్చిన ప్రతి దానినీ ఆసాంతం ఆస్వాదించి స్పర్శతో సుఖా న్ననుభవించాలనే తహతహ టీనేజర్లది అనే వాడు ఒక సైకాలజిస్టు మిత్రుడు. అది దాటి పది సంవత్సరాలు పైనే అయింది.

అనుభవంలో నవ్యత కోసం, ఆ నవ్యతతో సృష్టించే రచనల కోసం, రోజు కొక క్రొత్త చోటుకి వెళ్ళవలసిన . . రచయితను కాను!

ఇక—ఖరీదు చేసిన కైపు, కరిగిపోయిన తరువాత మిగిలిన అనుభవాన్ని కవిత్వంలోకి అనువదించే కవినీ కాదు! . . .

మరి? . . . భావాన్ననుసరించి అందంగా చెప్పగల భాష నాకు తెలియదు" . . .

"ఇది వరకొకసారి ఇలాగే . . ." తన అనుభవంలో గుర్తున్న వ్యక్తి తాలూకు విషయంతో, మాటల్లోకి దించాలనే ప్రయత్నం ఆమెది! . . .

. . .చెప్పే విధానం ఆంతర్యాన్ని వ్యక్తం చేస్తుంది. అసక్తి కనబరచాను . . .

పురుషుడి జీవితంలో మొదటి స్త్రీ అనుభవం . . .స్త్రీకీ, బహుశా పురుషుడి సాన్నిహిత్యం . . .వేసే ముద్ర బలమైనది! . . .

* * *

అయిదు సంవత్సరాలు ఇంచుమించుగా ఒకేలా, . . .

. . .మారుతున్న కాలెండర్లతో గతాన్నాశ్రయించాయి . . .ఈలోగా నాన్న పోవడం మినహాగా, నాకు సంబంధించినంత వరకు మార్పు లేమీ జరగలేదు.

నాలుగంకెల జీవితంతో ఏమి కొనుక్కోగలనో తెలియక పోయినా, . . .వీకెండ్స్‌లో అహల్య సన్నిధిని గడపటం, ఒక 'మస్ట్'గా ప్రారంభమైన అలవాటు . . . క్రమంగా వారమంతా ఆమె దగ్గరే ఉండి పోవాలన్పించేంతగా మారిపోయింది.

రెడ్డి త్రాగుతున్నాడు. మధువు మరింత ఉత్తేజానిస్తుందన్నాడు . . .

అవసరం కన్పించ లేదు. . . అక్కర్లేదని చెప్పగలిగాను! . . .

నాలుగు పదులు దగ్గర పడుతుంటే, జీవితంలో స్థిరపడాలనే ఆలోచన అంతరాంతరాళాలలో ఊపిరి పోసుకుంటున్నది . . . అనుదినం . . తరచుగా . . .అన్పించేది.

"అలసిపోయిన మగవాడి జీవితం . . .పెళ్ళినాశ్రయిస్తుంది.!" ఎక్కడో చదివిన గుర్తు! . . .

—విదశలోనైనా, స్త్రీకైనా . . . పురుషుడికైనా వివాహం ఒక ముఖ్య ఘట్టం. దైహికమే నన్పించేది— ఒకప్పుడు. కాని మానసికంగా ఎంత అనివార్యమో అనుభవంలోకి వస్తున్నదిపుడు . . .

అహల్యతో అదే అన్నాను—

"నిజమే! పెళ్ళి చేసుకోవడం ముఖ్యం! అమ్మాయిని చూడమన్నారా?" అంది.

"అమ్మాయి కావక్కర్లే దహల్యా! అర్థం చేసుకోగలిగి, తోడుగా ఉండగలిగిన స్త్రీ అయితే చాలు! . . ."

"అయితే ఇకనేం? మరి ఇంత వరకూ తారసిల్లలేదా?"

"ఇంత వరకు నేను చూసిన వారిలో, ఆ తరగతికి చెందిన వాళ్ళు ఉండి ఉండవచ్చును. కానీ ఆ ఆలోచన ఈ మధ్య వచ్చినది." .

"అయితే . . ."

". . .సూటిగా మాట్లాడుకోవడం మన ఒప్పందం. నువ్వు అంగీకరిస్తే "

"కానీ —మీరు సహించలేరు!"

"నేను కోరినది నీ దగ్గర ఉన్నప్పుడు, అది నేను కావాలని కోరి, పొందగలిగితే . . .అది నాకు సుఖాన్నే ఇస్తుందన్నది—నా విశ్వాసం" . . .

"నిజమే కావచ్చు! కానీ మన చుట్టూ ఉన్న సంఘంలో . . ."

". . .మన కలయిక సంఘానికి చెరుపు చేయనపుడు, . . .మనం కలసి జీవించితే సంఘానికి కలిగే నష్టం



వనకన్య

చిత్రం— ఏ. సంజీవరావు (ఇచ్ఛాపురం)

# చిత్రకళా ప్రదర్శన



సుమారు దశాబ్దం కిందట శ్రీ వి ఆర్. చిత్ర విశాఖపట్నంలో 'చిత్రకళాపరిషత్ సంస్థను స్థాపించారు. శ్రీ చిత్ర 'శాంతినికేతన్' లో పనిచేశారు. 'చిత్రకళా పరిషత్'ను శ్రీ చిత్ర స్థాపించడంలో శ్రీ అంట్యాకుల పైడిరాజు ప్రోత్సాహం ప్రోద్బలం ఉంది. ఈ సంస్థకు పైడిరాజుగారే అధ్యక్షులు. శ్రీ పి. వేణుగోపాలరావ్ గారు కార్యదర్శి.

ఇటీవల 'చిత్రకళా పరిషత్' వారు విశాఖలోని 'బా—బాపుభవన్' లో పదకొండవ చిత్రకళా ప్రదర్శనను మార్చి నెలలో ఏర్పాటు చేశారు. ఇందులో శ్రీ హరిభోశేఖర్, శ్రీమతి లతా చవన్‌వంటి లబ్ధ ప్రతిష్టులైన చిత్రకారుల చిత్రాలు కూడా ఉన్నాయి. ఈ చిత్ర కళా ప్రదర్శన వలన దేశం నలుమూలల లోని చిత్రకారులకు తమ ప్రతిభను చూపే అవకాశమే గాకుండా వారి కళా నైపుణ్యానికి తగిన సత్కారం కూడా లభించింది.

రంగుల మేళవింపులో, రేఖా విన్యాసంలో చిత్రకారుల ప్రతిభ ప్రశంసనీయం. ప్రకృతి సౌందర్యానికి సామాజిక స్పృహకు ఈ ప్రదర్శన దర్పణం పట్టింది. అందానికే కాదు. ఆవేదనకు కూడా చిత్రకారుడు చలిస్తాడన్న నగ్న సత్యం ఈ ప్రదర్శనతో మరోసారి బుజువుకావడం ముదావహం. నిరుద్యోగం, కల్లోలిత కడలి, జీవనభారం, దప్పిక మొదలైన చిత్రాలు కళాకారుల సామాజిక స్పృహకు సంకేతాలు.

'ఆలయానికి', 'హంసదూత్యం' చిత్రాలు మన తెలుగువారి ప్రాచీన కళారీతులకు ప్రతిబింబాలు. ఈ చిత్రం రచించిన శ్రీ ఐ. జె. సన్యాసిరావ్, శ్రీ ఎం. అప్పారావ్ గార్లు ఉత్తమశ్రేణి నగదు అవార్డులను అందుకున్నారు.

ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రారంభించబడిన ఈ ప్రదర్శన కళాభిమానులకు కనువిందు చేసింది.

**కె. పి. దేవ్**

---

లేదు!సంఘం వ్యతిరేకతకు తలవంచనవసరం లేదు! . . ."

"కానీ . . ."

". . .వ్యక్తం చేయదలచుకున్న అభిప్రాయాన్ని సంశయం సడలింపచేస్తుంది. కొంతకాల వ్యవధి అభిప్రాయాన్ని బలపరుస్తుంది.! . . .లేదా మరోలా మార్చవచ్చు. ఆలోచించుకునే తెలియజేయ్ . . ."

'కాదు' అంటే—విరహగీతాల నాశ్రయించను. 'అవునంటే నా ఆలోచనకు ఆలంబన లభిస్తుంది. కానీ . . . ఏమంటుంది? . . . వేచి చూడాలి! .

*   *   *

నెల రోజులు కంపెనీ పని మీద మద్రాసు వచ్చాను! . . .

మెరీనాలో చల్లని సాయంత్రాలు సైకత వేదికల్లో పసితనం కట్టుకునే పిచ్చుక గూళ్ళుచుట్టూ, . . . అహల్య చెప్పబోయే సమాధానం చుట్టూ నా ఊహాలు అల్లిబిల్లిగా అల్లుకుంటూ వుంటే, 'రేపు'ను గురించిన ఆలోచనలా . . . ఏదో అవ్యక్తానందం ఉన్నట్లనిపించింది! . . .

హైదరాబాదు వచ్చేశాను! .

కంపెనీ అధికారులకు మద్రాసు నుంచి తెచ్చిన విజ్ఞానం తాలూకు హక్కులను ధారాదత్తం చేసి గాలి పీల్చుకున్నాను.

మనసులో అహల్యను కళ్ళతో చూడాలన్న ఆలోచన కదిలింది.

గమ్యం చేరుకునే మార్గం తెలిసిన తరువాత గమనం కష్టతరమన్పించదు. స్వల్ప వ్యవధిలో తెలిసిన చోట . . . తరచుగా చూసేచోట—నిల్చున్నాను . .

అక్కడి దృశ్యంలో—

. . .సుమారుగా పది నెలలు దాటిన బాబు—ముద్దుగా, నీలి ముంగురులు నుదుట కదలాడుతున్నాయి. కళ్ళలో మురుకుదనం తొంగిచూస్తున్నది. కాళ్ళూ చేతు లూ ఆడిస్తూ త్త . . . త్త . . ."అను స్వరాలు మారూస్తూ అనడం వినిపిస్తున్నది.

చిన్ని పాదాలు ముఖాన్ని తాకుతుంటే, . . .ఆ రెండూ రెండు చేతులతో పట్టుకుని, పెదవుల కాన్చుకుని వంగికూర్చుని—! 'అత్తను కాదోయ్.. అమ్మ అనాలి!" . . .అంటూ నవ్వుతూంది అహల్య.

ఆమె దగ్గరగా వెళ్ళాను—చూసీ చూడగానే తమాషాగా నవ్వింది.

"చెప్పిన రోజునే వచ్చేశారే! . . . అదే నవ్వు.

"మాట చెల్లించుకోవడం అలవాటుగా మారిపోయింది! . . ."

కూర్చుని నావైపు చూస్తున్నాడు—ఆ బాబు . . .

"నా బాబు! . . ." పరిచయం చేసింది.

తన వైపు చూసి నవ్వాను . . .

"నిజం!... రేపులోని తీపిని అందించడానికి వచ్చాడు! . . ."

—రేపు మీద తీపిని పెంచుకోవడానికి తనే తెచ్చుకుందేమో! . . .

"పేరు రామచంద్ర! బాగుందికదూ? ఒక్క క్షణమాగి, ఆ బాబుని ఒళ్ళోకి తీసుకుంటూ, మళ్ళీ అంది: "అహల్యకు రాముడు దేవుడు! అహల్యకు చేరువగా రాముడు వచ్చిన తరువాత శాప విమోచనం! ఇక ఆ పైన శిల వంటిది కాదు జీవితం!" భవిష్యత్తులోకి చూస్తున్నట్లు అంది.

అహల్య ఒడిలో నుంచి ముందుకు వచ్చి, పాగుతూ అంచు వరకు వచ్చాడు బాబు. బాబును పట్టుకోవడానికి, తనూ లేచి ముందుకు వచ్చింది అహల్య.

"నే నీ ఊరు నుంచి వెళ్ళిపోవ అను కుంటున్నాను."

"కొన్ని సంవత్సరాలుగా మార్పు లేని, మర జీవితంలో మార్పు అవసరమే! . . .కానీ ఎక్కడికి?" అడిగాను.

"నేను తెలియని సంఘంలోకి! అహల్యకు రాముడు పునర్జన్మ ప్రసాదించాడు. ఈ రాముడితో తల్లిగా జీవితం ప్రారంభించాల ఉంది."

తండ్రి తెలియని బిడ్డ స్థానం ఎటువంటిదీ సంఘంలో? . . .

"తల్లిగా మమత పంచ గలిగినంత కాలం . . . మాతృత్వానికి గౌరవం ఉంటుంది!"... ఎంతటి విశ్వాసం—మనుష్యులమీద! . . .

—మాతృత్వం మమకారాన్ని పెంచుతుంది. బిడ్డనెత్తుకున్న స్త్రీని చూసినప్పుడు . . .ఒక క్షణమయినా పురుషుడికి తల్లి గుర్తు వస్తుంది.రావడం సహజం—తనూ ఒక తల్లి కన్న బిడ్డడు కావడం కారణమేమో! . . .

ముందుకు పడబోయిన బాబును పట్టుకున్నాను—క్రొత్త లేదేమో—చిలిపిగా నవ్వుతున్నాడు. బాబు చుబుకం మీద నల్లని మచ్చ—ఈ బాబు? . . .

"నీ రాముడు—రెడ్డి కొడుకు! . . . తెలుసా? . . ."

* * *

మద్రాసు నుంచి సికింద్రాబాదు రాగానే, రిసీవ్ చేసుకోవడానికి కంపెనీ కార్లో రెడ్డి వచ్చాడు. నెల రోజులుగా ఊళ్ళో లేని నేను ఆఫీసు విషయాలు అడిగాను.

'ఎన్‌జాయ్ చేయవలసినజాయ్' అంటూ నిర్వచనం చెప్తూ జీవితాన్ని ఒక జాలీ ట్రిప్‌లా గడిపే రెడ్డి ఏదో తీవ్రంగా ఆలోచిస్తున్నాడు . . . అడిగిన వాటికి ముక్తసరి సమాధానాలు ఇచ్చాడు.

చౌరస్తా దాటింది కారు . . .

ఇంకా తెరుచుకోని వైన్స్ షాపు ముందు కారాపాడు. 'ఎందుకూ?' అడిగాను. సమాధానం లేదు . . .

చుట్టూ చూశాను— తెల్లవారు జాము—చీకటి వెలుగు పోటీ పడుతున్నట్లున్నాయ్ . . .ఎక్కడ అలికిడి లేదు.

పలుచటి వెలుగులో ప్రకృతి ప్రసవ వేదన అనుభవిస్తున్నది . . .

రెడ్డి వెనుక తలుపులు తెరిచాడు. లోపలికి ఎందుకో వంగాడు — చూశాను—

ప్రశాంతంగా నిదురపోతున్న పసి కందు. తల్లి ఒడిలో తల పరచి నిదుర పోతున్న బాబు. రెడ్డి నోట వెలుగుతున్న సిగరెట్టు వెలుగుతో ఆ బాబు ముఖం మీద పచ్చ . . .

ఆశ్చర్యం . . .అర్థం కాలేదు? .

ఆ పసిబిడ్డను అందుకుని వడివడిగ నడిచి వెళ్ళాడు—ఆతృత నాపుకోలేక, నేనూ తలుపు తీసుకుని వెనుకకు రాబోతుండగ, . . .రెడ్డి రిక్త హస్తాలతో తిరిగి వచ్చి, తలుపు మీద నా చేతిని తొలగించి తలుపు లాగి, వేసి, కారు స్టార్ట్ చేశాడు.

రెడ్డి చేసిన దేనిటో అర్థం అయిన తరువాత ఆపుకోలేక అడిగాను . . .

చెప్పాడు—"రంగ...ఈ మధ్య కాన్పు కోసం తీసుకుని తీసుకుని...నిన్న సాయంత్రం వెళ్ళిందట. రాత్రి పన్నెండు గంటల వేళ ఒకతను . . .రంగ ఇచ్చిన అడ్రసు తీసుకుని వచ్చాడు. ఆ పిల్ల వాణ్ణి తీసుకువచ్చాడు వెంట' . . . నేనేం చేసుకుంటాను? నా మిసెస్ పిల్లలు 'కృష్ణా'లో వస్తున్నా రివాళే. ఇంతకన్నా యేం చేయలేను..." పొడిపొడి మాటలు . . .

కానీ, ఇంతకన్నా యేం చేయాలి?

అంతకు మించిన దారుణం ఏమీ ఉండదీ ప్రపంచంలో . . .

కారు స్పీడ్ పెంచాడు రెడ్డి. ఏ ఆలోచనో మైకంలా పరుగెత్తిస్తున్నట్లనిపించింది . . .

నా మిసెస్ . . .నా పిల్లలు . . .' ఎంత స్వార్థం? . . .తన రక్తం' పంచుకున్న తన వాడు కాడు— అనాథ పిల్లవాడు.

రంగ—రెడ్డి చేతుల్లో పరాజిత. రెడ్డి రహస్య జీవితంలో రంగ—ఒక చీకటి మలుపు.

తెలిసినది చెప్పాను—అహల్యతో.

విట్చ్ స్వప్నాలో వెలువడేది గాలి కాదు . . . ఒక ఆత్మపడే ఆవేదన అంటాడో ఇంగ్లీషు కవి. అక్షరాలా నిజమనిపించిం దా క్షణం.

అహల్య ఒడిని ఆసరాగా నిల్చున్న బాబు తలని నిమురుతున్నాయి . . . ఆమె చేతులు . . .


". . .మన మధ్య ఇటువంటి ప్రసక్తి ఎప్పుడూ రాలేదు కానీ, నా తల్లి నాకోసం బ్రతుకుతున్నాననేది. నాకు ఏలోటు రాకూడదనే ఆలోచన ఆమెది. ఆమె శాయశక్తులా ప్రయత్నించింది. ఆమె శక్తి సంచన కాలేదు . .

"పరువూ ప్రతిష్ట వదులుకున్నా, నమ్ముకున్నవాడు వయసు వంచన చేసినా, తనకు మిగిలిన మానమూ మర్యాదా వృథా కాలేదు. మనుగడ నిచ్చాయనేది. అంగడిలో నిల్చున్న అమ్మ దగ్గరికి వచ్చిన వాళ్ళకు తన దగ్గర ఉన్నది ఇచ్చి, తనకు కావలసినది తీసుకునేది. ఈ మారకం లోనూ ఎన్నో విపత్తులు . . .ఎన్నో ఇబ్బందులు . . .ఎదుర్కున్నాననేది.

". . .నన్ను పెంచడానికి ప్రేమ బంధం నిలుపుకోవడానికి తను పడిన శ్రమ నాకు ఎదురు కాకుడదని . . . నా జీవితాన తల్లినయే అవకాశాన్ని దూరం చేసింది . . .అమ్మ చివరి రోజుల్లో ఈ విషయం చెప్పేది— నేను తల్లిని కాలేను . . .

"ఎన్నో ముందుగా ఊహించిన అమ్మ—పాపం, జీవితం నేర్పిన పాఠాలు తప్ప . . .చదువు నాగరికత చేసే సౌకర్యాలను తెలుసుకోలేక,చదువు లేని అమ్మ—సంఘం వెలివేసిన జీవితం మిగిల్చిన వ్యాధులు తెలుసుకో లేక, తెలుసుకున్నా నివారించుకోలేక . . .తాను బలై పోయింది . . .

"తను పొందలేనిది నాకు ఇవ్వా లనుకున్న అమ్మ నాకు చదువు చెప్పించింది. ఆ చదువు విజ్ఞానంతో పాటు వివేకాన్ని ప్రతిఘటించే విశ్వాసాన్ని కలగ జేసింది. ఆ విజ్ఞానపు తృప్తి చాలనే అనుకున్నాను.



ఇద్దరు

చిత్రం— పావని కిరణ్ (తెనాలి)

"కానీ—ఒంటరిగ మిగిలిపోయిన నేను సమాజానికి అబలగా కన్పించాను. మొదటి సారి లొంగ దీసింది. తరువాత నేనే సమాజాన్ని లొంగ దీసే ప్రయత్నాలు చేశాను.

"ఫలితం ఇప్పుడు నాది ఖరీదైన జీవితం. డబ్బుతో కొనగలిగిన ప్రతి దాన్నీ స్వంతం చేసుకోగల స్థితినాది.

ప్రతి నెలా మెడికల్ చెకప్ చేయించుకోవడానికి, నన్ను అర్థం చేసుకుని నాతో సహకరించే లేడీ డాక్టరు దగ్గరకు వెళ్ళడం అలవాటు నాకు . . .

ఆరోజు—ఉదయం ఏడుగంటల వేళ డాక్టరు దగ్గర్నుంచి తిరిగి వస్తుంటే, పసిబిడ్డ గుక్కతిప్పుకోకుండా ఏడుస్తుంటే, పది మందీ చేరి తలకు తోచిన వ్యాఖ్యానాలు చేస్తున్నారు. ఏమిటో తెలుసు కోవాలని దగ్గరకు వెళ్ళాను. ఎవరూ ఆ బిడ్డను చేరదీయలేదు. పోలీసు స్టేషన్లో ఆ బిడ్డను ఇవ్వాలని ఎవరో అన్నారు.

కానీ—అవసరం లేదని వదిలివేసిన వాళ్ళకి . . . పారేసుకున్నారేమో నన్న అపోహతో . . .తిరిగి అందించడ మవివేకం. . . . అది నాకు తెలుసు— వెంట తెచ్చుకున్నానందుకే. . . ."

నిద్రతో కనురెప్పలు వాలుతున్న బాబును భుజం మీద పడుకో బెట్టుకుని జోకొడుతున్నది అహల్య. . . .

"మగాడు పదులు దాటలే, ముసలి తనం సగం వచ్చినట్లే ఆడదానికి లనేది అమ్మ. ఎంతో కాలం ఇలా సాగదు. పలుగురు పంచుకున్న నా జీవితంలో, నా సంపాదన నా తదనంతరం . . . కుక్కలు చింపిన విస్తరి కాక మానదు. నీరు తర ుగా అన్నట్లు— ఇది ఫాక్ట్. ప్రిస్టిం చిన జీవితం వరం కాకున్నా, ఆత్మ హత్య అన్న శాపంతో . . .నాకు నేనే నా జీవితానికి అంతం కల్పించుకోలేను. ప్రపంచంతో పరుగెత్తలేక పోయినా, నడిచేందుకు తగిన చేయూత కావాలి. . . .నేను తెచ్చుకున్న చేయూత ఈ రాముడు' . . . మెడ చుట్టిన బాబు చేతిని నిమురుతూ,నా వైపు నుంచి చూపు మరల్చి అంటున్నది.

"నేను పెంచేబిడ్డ నన్ను . . . అమ్మా అనే పిలవాలి. రెడ్డి కొడుకనీ, రంగ తల్లి అనీ తెలియడం నేను సహించలేను. . . .అందుకే ఇక్కడి సమాజం నుంచి దూరంగా వెళ్ళి పోయి, ప్రశాంతంగా రాముడితో ఆహ్లాద్యగా బ్రతకాలని ఉంది. అవసరం కోసం అందాన్ని అమ్మకానికి పెట్టి అద్దె బతుకు బతికే అహల్యగా. . . గడచిన జీవితాన్ని మరిచిపోవాలనుంది" . . .ఆమె మాటలు దృఢంగా ఉన్నాయి

తాను లేచి మంచం మీద పడుకో బెట్టి,బాబుకి గ్లాస్కో క్లాత్ కప్పింది. రాముడుఅహల్య దగ్గర నిద్ర పోతున్నాడ . . .

". . .బాబు తండ్రి కావాలను కుంటాడేమో?. . ."

నేని చూస్తున్న నా (లోని) ప్రశ్నకు సమాధానం ఆమిస్తుండగా. వచ్చిన సందేహం అది.

ఆదోలా నవ్వింది అహల్య.

". . .తండ్రి లేని పిల్ల లెందరో ఉన్నారీ ప్రపంచంలో. తండ్రు లున్నా తండ్రి ప్రేమ నోచుకుని తనయు లెందరో. తండ్రి తెలియని బిడ్డల తల్లి నమితంగా ప్రేమించడమూ నాకు తెలుసు.సంఘానికి వెలిగా బతుకుతున్న అమ్మ జీవితం నాకుఅర్థమయినా నేను అమ్మను గురించి ఎప్పుడూ చెడుగా ఆలోచించలేదు. నాకూ అమ్మ ఉందనే తృప్తిలో బతికాను.

". . . తల్లి కోసమే తన పిల్లం నభిమానించే తండ్రులు కొందరు ఆ తల్లి పోతే తన పిల్లలన్న అభిమాన మైనా లేక, వీధిలోకి తరిమిన కసాయి తండ్రి మనస్తత్వం చూసిన తరవాత తండ్రి లేక పోయినా ఫరవాలేదనిపించిన క్షణాలున్నాయ్ నా జీవితంలో. .

"అయినా, తల్లిగా నేను ఒడి చేర్చి సంతగా చేరదీసే మగమనస్తత్వం అరుదు, అసలు లేరేమో. కాని ఉంటే ఆహ్వానిస్తాను బాబు కోసం. ."

ఆశించిన సమాధానం వచ్చింది.✱